# మెరిసే- నక్షత్రాలు!!

★

* రచన: శ్రీమతి వసంత రామానుజం *



సాయంకాలము 5 గంటలు అయినందువలన, ఆఫీసు వదలిన వెంటనే రామారావు యింటికి వచ్చాడు. అతని భార్యాలక్ష్మి. భర్త యింటికి రావడంవలన ముఖం కాళ్ళు చేతులు కడుక్కోడానికి నీళ్ళు యిచ్చింది.

రామారావు ముఖం కడుక్కొని టవల్‌తో తుడుచుకుంటూ కుర్చీలో కూర్చున్నాడు. ఇంతలో లక్ష్మి కాఫీ గ్లాసు తీసుకవచ్చి యిచ్చింది. రామారావు కాఫీ త్రాగుతూవుడంగా లక్ష్మి "ఏమండి డబ్బుకోసం ప్రయత్నించారా? మూడు రోజుల్లో మార్వాడి వానికి రెండువేలు ఇవ్వక పోతే మన బ్రతుకు నడివీధిలో వుంటుంది. మీ ఆఫీసులో లోన్ అడుగుతానన్నారు దొరికిందా?... అన్నది.

కాఫీత్రాకి కాళీగ్లాసు చేతికి అందిస్తూ "ఏంచెయ్యమంటావు లక్ష్మి మార్వాడి బాకి తీర్చేయాలని, డబ్బుకోసం అడగని చోటంటూలేదు. అందరు ఏకో సాకు చెప్పి లేదంటున్నారు. కడపట ఆఫీసులో రెండువేలు లోన్ అడిగితే, వారుకూడా యిచ్చేవిధంగా లేదు. ఏం చెయ్యాలో నాకే తెలియడండా వుంది." అని బాధగా అన్నాడు.

ఇంతలో తనకూతురు రాధ కాన్వెంటు నుండి వస్తూ 'నాన్నా' అని రెండుచేతులు చాపుకుంటూ రావడంతో రామారావు అన్ని బాధలు మరచి చిరునవ్వుతో "రామ్మా రాధా" అని ఎత్తుకొని ఒడిలో కూర్చోబెట్టుకున్నాడు. కల్లాకపటం తెలియని తన కూతురు రాధ ముద్దులొలుకుతూ ఒడిలో కూర్చొని ఆరోజు చెప్పిన పాఠాలు తనకు చెప్తూవుంటే సంతోషంగా వింటూవచ్చాడు.

ఆరోజు రాత్రి రామారావు ప్రక్కన రాధ పడుకొని నిద్రపోతూవుంది. రాధ ప్రక్కన లక్ష్మి ఏకష్టం తెలియకుండా ప్రశాంతంగా నిద్రపోతూవుంది. రాత్రి 10-30 గంటలు అయితేను రామారావుకు నిద్రరాలేదు ఇంటిలో అప్పులవాళ్ళు వస్తూవుంటే అతనికిమాత్రం ఎలాగ నిద్ర పడుతుంది. కిటికీ నుండి ఆకాశంలో చూస్తూ వుండిపోయాడు. అతనికి నక్షత్రాలు ఆకాశంలో తళతళ మెరుస్తూ సంతోషంగా నవ్వుతూ వున్నట్లు కనుపించ సాగింది. వాటికి ఆలోకంలో ఎటువంటి బాధలు లేవు.

రామారావు అలాగే చూస్తూ వుండగా గతస్మృతులు జ్ఞాపకానికి వచ్చింది.

♦ ♦ ♦

రామారావుకు నా అనే వాళ్ళులేరు. లక్ష్మి, రామారావుకు భార్యగా వచ్చిన కొంతకాలము తర్వాత పట్నంలో టెంపరరీగా ఒక ఆఫీసులో గుమాస్తాగా చేరాడు. తనకు ఏదైనా బాధకలిగే సంఘటనలు జరిగితే, దాన్ని ధైర్యంతో ఎదుర్కొని పోరాడి ముందుకు సాగిపోయే ధైర్యంలేగు ఎప్పుడూ తన మనసుకు విరోధంగా నడచుకోనేవాడుకాడు. తనప్రాణాన్ని అయినా పోగొట్టుకుంటాడే కాని, ఆత్మాభిమానాన్ని చంపుకొని బ్రతికికే వ్యక్తికాడు.

పట్నానికి 4 మైళ్ళ దూరంలో వున్న కృష్ణాపురం తన మామగారి వూరు. అక్కడ వారికి భూములు పండ్ల తోటలు చాలావుంది. సంగము పొడవునా పంటలు పండుతూవుంటుంది. వారికి లక్ష్మి ఒక్కతే కూతురు. లక్ష్మి తన్ను పెండ్లి చేసుకొని పట్నంవెళ్ళడం అత్తగారికి

యిష్టంలేదు. అతనికి అత్తగారింటిలో కూర్చొని తినడం యిష్టంలేదు.

అందువలన తను అత్తగారింటికి వెళ్ళి చూచి ఎవ్వరూ పట్టించుకోరు. "అల్లుడు వచ్చాడని గాని ఎందుకు వచ్చాడా? కష్టపడుతున్నాడా, సుఖపడుతున్నాడా" అనిగాని ఆఅత్తగారు అడగరు.

అక్కడకు అల్లుడు వచ్చాడంటే మామగారు. నవ్వుతూ ఆహ్వానించి విచారించి ఏదైనా సహాసం చేస్తారు. అదే అత్తగారు అల్లుడు వస్తే ఒక పురుగులాగ చూస్తారు. లక్ష్మి వాళ్ళకూతురు కాబట్టి వెళ్ళిందంటే ఏకొదవ లేకుండా ఏంకావాలన్నా తీసియిచ్చి పంపుతారు. అల్లుడు సంతోషంగా సౌఖ్యంగావుంటేనే కదా తనకూతురు పదికాలాల బాగుపాటు ఉంటుందని ఎందుకు అనుకోరు? ఒకరోజు...

రామారావు కుర్చీలో కూర్చొని పుస్తకం చదువుతున్నాడు. రాధ మరోకుర్చీలో కూర్చొని పుస్తకం లోనిది చూచి పలక మీద వ్రాస్తూవుంది,

లక్ష్మి కృష్ణాపురం వెళ్ళి రెండెడ్ల బండిలో యింటికి వచ్చింది. బండిదిగి పండ్లబుట్ట తీసుకొని లోనికి వచ్చింది. మిగతసామాన్లు బండివాడు ఇంటిలోని చేరవేశాడు. బండివాడు వెళ్ళగనే లక్ష్మి సంతోషంతో "ఏమండి, అమ్మ నాకు నాలుగుక్రొత్త చీరెలు తీసియిచ్చింది! ఒక మూట బియ్యం కూరగాయలు పప్పు మిరపకాయలు అన్ని యిచ్చిపంపింది. ఇంటిఖర్చుల కోసం రెండొందలు కూడా ఇచ్చి పంపిందండి... అని చెప్తూ వుంటే...

రామారావుకు ఏంచెయ్యాలో తెలీకుండా పోయింది. తనకోపం ఆవేశాన్ని ఆపుకోలేక పోయాడు. వెంటనే కోపంతో తను చదువుతున్న పుస్తకాన్ని మూసి "అవునులక్ష్మి! మీ అమ్మ చాలా మంచిది. ఎందుకంటే నీవు యిక్కడి పరిస్థితులు. అక్కడవరుసగా చెప్పినందు వలన, నన్ను ఎందుకూ పనికిరానివాణ్ణిగ జమకట్టి యివన్ని యిచ్చిపంపింది. అయినా మీ అమ్మ సంగతినాకు తెలియదా అల్లుడు వచ్చాడంటే ఎంత మర్యాదగా చూస్తుందో నాకు బాగా తెలుసు. ఏనాడైన అల్లుడనే భావంతో ఒకపూట అన్నంపెట్టిందా? నాకన్న మీ యింట్లో పని చేసే కూలివాణ్ణి బాగుగా చూసుకుంటుంది. అన్నాడు.

లక్ష్మి, ఎందుకండి మిమ్మల్ని వేరుగా నన్ను వేరుగా చూస్తారు, మా అమ్మ నాకుయిస్తే ఒకటి, మీకు యిస్తే

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు
ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
★
గర్భపోషణకు, సుఖ ప్రసవమునకు
గర్భ రక్షక
★
వేవిళ్ళకు, మలబద్ధకమునకు
మాదీఫలరసాయనం
★
ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి
సౌభాగ్యశొంఠి
★
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు - 600 014.
ఏజెంట్లు :—
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)
విజయవాడ.

మరొకరకంగా భావిస్తారు. మీరు యిలా అంటారని తెలిసివుంటే యివన్నీ తీసుకవచ్చే దాన్నికాదు. మా అమ్మకు నేను తప్ప ఎవరున్నారు. నాకు కాకపోతే మరెవరికి యిస్తారు చెప్పండి. ఇవన్నీ నా తలవ్రాత...అని ఏడ్చుకుంటూ లోనికి వెళ్ళిపోయింది.

రామారావుకు ఏం చెప్పాలో, ఎలా అర్థంచేసుకొనే విధంగా వివరించాలో తెలియకుండా పోయింది.

♦ ♦ ♦

ఇంతలో "నాన్నా! నాన్నా!" అని బుజంపట్టి వూపుతూ వుంటే, రామారావు నక్షత్రాలనుండి దృష్టిని మరల్చి రాధవైపు చూశాడు. రాధ, నాన్నా! మీరు యింకా నిద్రపోలేదా? అన్నది.

రామారావుటైం చూసుకుంటే రాత్రి 12-45 నిముషములు కావస్తుంది. ఇంకా తాను నిద్రమేల్కొంటే లాభంలేదని రాధనుచూచి నిద్రరాకుండా వుంటే కిటికీ నుండి మెరిసే నక్షత్రాలను చూస్తూ వుండిపోయాను. నేను పడుకుంటాను పడుకోమ్మా! అని పడుకున్నాడు. రాధ తన చిన్నారి చేతులతో తండ్రినికౌగలించుకొని హాయిగా నిద్రపోయింది.

♦ ♦ ♦

రామారావు మరుసటిరోజు ఆఫీసుకు త్వరగా వెళ్ళాడు ఆఫీసులో మిగతగుమాస్తాలు, ప్యూనులు యింకా రాలేదు. ఆఫీసుమేనేజరు, అతని ప్యూను మాత్రం వచ్చివున్నారు. మేనేజరు అందరికన్న ముందుగా వచ్చితను రూములో ఫైల్సు చూస్తున్నాడు. ప్యూన్ని అడిగితే మేనేజరు ఒక్కరే గదిలో వున్నారని... చెప్పడంతో ధైర్యంగా లోనికి వెళ్ళాడు రామారావు.

మేనేజరు తలవంచుకొని వ్రాసుకుంటూ వుండడంతో "సార్" అని మెల్లగా పిలిచాడు.

తనువ్రాస్తూ రామారావుని తలఎత్తి చూచి మరల వ్రాసుకుంటూ "ఏమండి రామారావు గారు! ఏమైనా నాతో మాట్లాడాలా" అన్నాడు.

"మీతో పనుండి వచ్చాను, మీరు...మీరు...అని సందేహించడంతో మేనేజరు "ఎందుకు సందేహిస్తున్నారు చెప్పండి" అన్నాడు.


"మరేంలేదండి నాయింటి పరిస్థితులు బాగుగా లేదు ఒకరికి రెండువేలు రేపటి సాయంకాలం లోపలయివ్వాలి. అదియిస్తేనే నాపరువు కాస్తవుంటుంది. అదిగాని యివ్వకపోతే నేను జీవించి ప్రయోజనం లేదు. ఈ డబ్బు కోసం లోన్ అప్లికేషన్ మీకు యిచ్చివున్నాను. అది పాస్ అయ్యేవిధంగా చేయండి. ఈ పైకాన్ని నెలనెల నాజీతంలో కొంత అప్పుక్రింద జమకడతాను ప్లీజ్ యీ ప్రమాదం నుండి నన్ను కాపాడండి అని ప్రార్థించాడు.

మేనేజరు వ్రాయడం మాని చెప్పిందంతా విని

చిరకాల మన్నిక - అతి ప్రకాశవంతమైనది - నవీన నవీతనము!

నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,
విశిష్టతకు ప్రసిద్ధిచెందినది
అన్ని విధములైన కలర్ కమలములూ
మావద్ద దొరుకును.
మా వజ్రములకు గ్యారంటి ఇవ్వబడును.




: తయారించువారు :

NOVEL DIAMOND WORKS,
West Rani, Street, : : Tiruchirapalli-8.

రెండు నిముషాలు ఆలోచించి రామారావుగారు, మీకు ఏవిధంగా ఎలా చెప్పాలో తెలియడం లేదు. మీ యొక్క కష్టపరిస్థితులు నాకు బాగా తెలుసు కాని మన డైరక్టర్లకు తెలియవు కదా! మీగురించి డైరక్టరుకు పర్సనల్‌గా చెప్పాను. కాని వాళ్ళు మీరు టెంపరరీ వారని యింక పర్మనెంటు కాలేదని మీకు డబ్బు సహాయం చేయడానికి నిరాకరించారు సారీ! నేను, మీకు ఏమీ చేయలేకపోతున్నాను అని తనవిచారాన్ని తెలిపాడు.

రామారావు నిరాశతో నేరుగావచ్చి తనసీటులో కూర్చున్నాడు. తనబ్రతుకు మీద తనకే అసహ్యంగా భావించాడు. అత్తమామల దగ్గరబోలెడు డబ్బుంది. కాని యిచ్చేవాళ్ళుకాదు. తన మామ యివ్వడానికి ముందుకు వస్తేను అత్త యిప్పించేది కాదు.

...ఒకరోజు సాయంకాలం ఆఫీసువదలిన వెంటనే యింటికిరాగానే లక్ష్మి ఏడ్చుకుంటూ "ఏమండి! అమ్మాయి మీరు వెళ్ళినప్పటి నుండి మూసిన కన్ను తెరవకుండా వుంది. జ్వరంతో వొళ్ళు అంతా కాలిపోతూ వుంది" అన్నది.

నేను కంగారుతో పడకగదిలో వెళ్ళి చూస్తే, రాధ కండ్లు మూసికొని పడివుంది. తాను ఆఫీసుకు వెళ్ళినపుడు కన్న సాయంకాలాని కంత ముఖం పూర్తిగా మారిపోయింది. చెయ్యి పట్టి చూస్తే వేడితో కాలిపోతూవుంది. ప్రాణంలో ప్రాణమైన రాధ అలావుండడం చూస్తూ వుంటే తనకు తెలియకుండా కండ్ల వెంబడి కన్నీళ్ళు రాలసాగింది. వెంటనే డాక్టరు పిల్చుక వచ్చాడు.

డాక్టరు రాధను చాలా సేపు పరీక్ష చేసి ఒక ఇన్‌జంక్షన్ ఇచ్చాడు. తర్వాత "రామారావుగారు! అమ్మాయికి విషజ్వరంగావుంది. టైం ప్రకారం ఇన్‌జంక్షన్స యివ్వాలి." అని మందులు, చీటి వ్రాసి యిస్తూ "ఈ మందులు తెప్పించండి రెండు గం॥కు ఒకసారి మాత్రలు ఇవ్వండి రేపు వుదయం మరల వచ్చి చూస్తాను అని వెళ్ళిపోయారు. తనకు ఏంచెయ్యాలో తెలియకుండాపోయింది. చేతిలో నయాపైసలేదు. డాక్టరు యిచ్చిన మందుల పట్టీ చూస్తూవుంటే ఎంతలేదన్నా కనీసం మూడు వందలు అయినా కావలసి వుంది.


డాక్టరు వ్రాసి యిచ్చిన చీటీని లక్ష్మి దగ్గర యిచ్చి "లక్ష్మి యిప్పుడే వస్తాను. అమ్మాయిని జాగ్రత్తగా చూస్తూ వుండు. అని గబగబ అద్దె సైకిలు తీసుకొని మామగారి వూరైన కృష్ణాపురం వైపు ప్రయాణం సాగించాడు. రాత్రి 8 గం॥లు వుంటుంది సైకిలు రోడ్డు మీద త్రొక్కుతూ వుంటేను మనసంతా రాధ మీద నే వుంది. ఎదురుగావచ్చే బస్సులు లారీలు వాటంతట అదే ప్రక్కకు తొలిగి పోతూవుంది. చీకటిలో వీధి లైట్లు మిణుకు మిణుకు అని వెలుగుతూవుంది. ఒక ప్రక్క తనకి తెలియకుండా కండ్ల వెంబడి నీళ్ళు కారుతూవుంది.

మనసులోనే "భగవంతుడా! రాధను నాకు దక్కించు. నాజీవితంలో ఆస్తి పాస్తులు నిన్ను కోరలేను. నా చిన్నారితల్లిని నానుండి వేరుచేయకు" అని ఏడుస్తూ ప్రార్థించాడు.

ఏలాగైతేనేం త్వరగా కృష్ణాపురం చేరుకున్నాడు. తనును చూచి మామయ్య రండి అల్లుడు గారు! రండి... అని ఆహ్వానించాడు. తను వచ్చిన పని వివరంగా తెలిపి "మామయ్యా! రాధ చావుబ్రతుకులో వుంది. మూడు వందలు యివ్వండి మందులు కొనాలి" అని ప్రార్థించాడు.

ఇంతలో లోపలినుండి అత్తయ్య "ఇదిగో ఒక సారి

ఫోన్ నెం. 21386



Saradha

KNITTING MILLS

TIRUPUR-638604.

లోపలకు వస్తారా?...అన్నది. మామయ్య లోపల వెళ్ళగనే మీ చాదస్తం అల్లుని మాటలు నమ్మి డబ్బులిచ్చేరు. ఇలాగ అతను ఎన్ని పర్యాయాలు వచ్చి దానికి కావాలని, దీనికి కావాలని డబ్బుతీసుకవెళ్ళేది మనకు తెలిసిందేగా! ఇతనికి ఇదొక అలవాటు అయిపోయింది అన్నది కోపంగా.

"అది కాదే! అతని పరిస్థితి చూస్తుంటే రాధకు సుస్తీగా వున్నట్టుంది. మనవరాలిని మనం చూడటానికి పోకపోతేను కనీసం పైకం అయిన యిచ్చి సహాయం చెయ్యొద్దా" అన్నాడు జాలిగా.

"మీరు వెయ్యిచెప్పండి, లక్ష చెప్పండి. డబ్బులు మాత్రం యిచ్చి పంపకండి. అంతగా యివ్వాలనుకొంటే యాభై, అరవైయో యిచ్చి పంపండి"... కసరుతూ చెప్పింది.

మామయ్యహాలులో వచ్చిచూస్తే రామారావు లేడు, ఇంతలో పనిమనిషివచ్చి "అయ్యగోరు! అల్లుడుగారు వెళ్ళిపోయారండి. మీతో చెప్పమన్నారు." అని అన్నాడు.

రామారావుకు ఏడుపు ముంచుకొని వచ్చింది చీకటిలో సైకిలుత్రొక్కుతూ దారిపొడుగునా ఏడ్చుకుంటూ వచ్చాడు. "ఏమిటో రకరకాల మనస్తత్వం గల మనుష్యులు, నిజంచెపితేను నమ్మరు తనకూతురు బిడ్డకు జబ్బుగా వుందని చెప్తేను, వచ్చిచూడటంపోగా సహాయంచేసే వాళ్ళను ఆడ్డగించి ఒక పురుగులాగా చూస్తారు." నా చిట్టి తల్లి రాధను తలచుకొని భగవంతుని మీద భారం వేసి "భగవంతుడా ఇకనీవే నాకు దిక్కు నా రాధ కోసం నా ప్రాణాలు అయినాఇస్తాను. నా రాధను కాపాడు. అని హృదయ పూర్వకంగా ప్రార్థించాడు.

సైకిలు యింటి ముందు ఆగింది. భయంతో రాధకు ఏమైయిందో అని ఆదుర్దాగా లోనికి వెళ్ళాడు.

లక్ష్మి రాధకు చెంచాతో హార్లిక్సు నోటిలో పోస్తూ వుంది. టేబుల్ పైన మందులసీసాలు, ఇన్‌జక్షన్స్ మందులు వుండటంతో ఆశ్చర్యంగా లక్ష్మివైపు చూశాడు.

లక్ష్మి "ఏమండి అలా చూస్తారు. ఈ మందులు ఎలా తెచ్చానని చూస్తూన్నారా! మీరు వెళ్ళిన వెంటనే మీ స్నేహితుడు రవి వచ్చారు. ఇక్కడ అమ్మాయిని చూచి మిమ్మల్ని అడిగారు. మీరు మందులు కొనటాని డబ్బు కోసం బయటకు వెళ్ళారని చెప్పాను. అతను వెంటనే "చెల్లెమ్మా! నాకు యీరోజే అరియర్సు మూడొందలు వచ్చింది యీ డబ్బు మీరు మెల్లిగా నాకుయివ్వండి. ముందు రాధను కాపాడండి." అని పైకం యిచ్చారు.

నేను ఏమిచెయ్యాలో తెలియకుండాపోయింది, వెంటనే రవి డాక్టరు వ్రాసియిచ్చిన చీటీమందుల తీసుకొని వచ్చి, సహాయం చేశారు. అమ్మాయికి ఒక గంటకు రెండు మాత్రలులేయడం వలన, అమ్మాయి కొంత కోలుకొని, హార్లిక్సు త్రాగుతూవుంది అని చెప్పింది...

◆ ◆ ◆


"ఏం రామూ! ఏమిటి ఆలోచిస్తున్నావు" అని అనడంతో ఉలిక్కి పడి ప్రక్కన చూశాడు. రవి బుజంమీద చెయ్యివేసి "రాము! ఇలా ఆఫీసులో కూర్చొని పగటికలలు కంటూవుంటే మనం పనివదలేసి యింటికి పోవలసిందే టేబుల్ మీద ఫైల్సు ఎప్పటికప్పుడు అన్సర్లు వ్రాసి పంపించు" అన్నాడు.


రామారావు "రవి! నీ గురించే ఆలోచిస్తున్నాను. భంధువులు పేరుకుమాత్రమే. స్నేహితులే నిజమైన బంధువులు ఆరోజు రాధ మందులకు నీవు మూడొందలు ఇచ్చినందువలన నా రాధ నాకు దక్కింది. ఆ డబ్బుకోసం ఎక్కడెక్కడో ప్రయత్నించాను దొరకలేదు. చివరకు మా అత్తమామలను కూడా అడిగాను సహాయం చెయ్యలేదు నీకు ఎలా కృతజ్ఞత చెప్పుకోవాలో తెలియకుండా వుంది" అన్నాడు.

"రామూ! మనలో కృతజ్ఞతలు ఎందుకు అపరిస్థితిలో

ప్రతి పేనాలకు సరిపోవు...

సర్జన్ ఇంక్






చిరకాల అనుభవస్థులైన పనివారలచే మేము అత్యాకర్షణీయమైన జంకాళాలు మరియు బెడ్ షీట్లను తయారుచేస్తున్నాము.

ఆర్డరు ఇచ్చిన వెంటనే సరకు పంపగలము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

: వివరములకు :

ఎ. కె. ఎన్. టెక్స్‌టైల్స్

భవాని - 638 302.

రాధను చూచిన ఎటువంటి వాడును సహాయము చేయకుండా వుండలేడు. సాటిమానవునిగా సహాయము చేశాను. అని అన్నాడు రవి.

◆ ◆ ◆

రామారావు ఆరోజు ఆఫీసు వదలిన వెంటనే యింటికి వచ్చాడు. ఇంటి తలుపు తాళంవేసి వుండటంతో ఆశ్చర్య పోయాడు. ఇంతలో ప్రక్కయింటి నుండి రాధ పుస్తకములతో తాళం తీసుకవచ్చి "నాన్నా! అమ్మ గ్రామానికి వెళ్ళింది. మీరువస్తే యీతాళం మీకు యిమ్మని ప్రక్కయింటి పిన్నిగారికి యిచ్చి వెళ్ళింది" అన్నది.

తాళంచెవి తీసుకొని తలుపు తెరచి లోనికి వెళ్ళాడు బట్టలు మార్చుకొని ముఖం కాళ్ళు చేతులు కడుక్కున్నాడు రాధ "నాన్న! అమ్మ రాత్రికి రావడం ఆలస్యం అయితే మిమ్మల్ని నన్ను అన్నంతిని పడుకోమని చెప్పింది" అన్నది.

మనసు ఎక్కడో వుండిపోయింది. రాధ, జబ్బుపడిన రోజున, తనభర్తను అవమాన పరచిన రోజునుండి 'తన తల్లి తండ్రుల యింటికి పోనని ప్రమాణం చేసింది.' ఆనాటినుండి ఒక సం॥ము కాలంగా గ్రామానికి వెళ్ళింది లేదు. చాలాకాలంగా తల్లి తండ్రుల యింటికి వెళ్ళని లక్ష్మి, యీనాడు ఎందుకెళ్ళింది. నా దరిద్రాన్ని వాళ్ళకు చాటి చెప్పడానికా, ఒకవేళ చేస్తేను ఆదుకోనే వాళ్ళు కారు. జీవితంలో ఏదైనా పోగొట్టుకోవచ్చును కాని, ఆత్మాభిమానాన్ని పోగొట్టుకుంటే తిరిగిరాదు. పరిస్థితులు తన్ను ఇంతటి హీనస్థితిలో తీసుకొని వెళ్ళుతూ వుంటే, వాటిని ఎదిరించే శక్తి నికోల్పోయాను. జీతంలో సుఖంఅనేది ఎరుగని నేను ఎందుకు ఎవరికోసం ఏ ఆశలతో సంబ్రతకాలి? ఆదేసమస్య తనముందు నిలబడ సాగింది.

ఇలాగే ఎంతసేపు కూర్చొని వుండిపోయాడో తెలియదు. రాధ "నాన్నా! రాత్రి 8 గం॥లు కావస్తుంది అన్నంతిందాం రా!" అని చెయ్యి పట్టుకొని వూపుతూ వుంటే లేచి యిద్దరం వంటగదిలో వెళ్ళారు. చేతులారా అన్నం కలిపి రాధ నోటికి ముద్దలు అందిస్తూవుంటే రాధ "నేను తింటాను మీరుతినండి" అన్నది. బాధగా "ఈ రోజు నాచేతులతో నీకు అన్నం తినిపిస్తాను." అని ప్రేమతో అన్నం తినిపించసాగాడు.

(తరువాయి 79 పేజిలో)



(73 వ పేజీ తరువాయి)

ఆరోజు అమావాస్య చంద్రుడు లేడు. చీకట్లో నక్షత్రాలు తళతళ మెరుస్తూవుంది. మధ్యాహ్నం నిద్రలేనందు వలన రాధ అన్నంతిని పడుకున్న వెంటనే నిద్రపోయింది.

లక్ష్మి తనమాటలకు కట్టుబడక తిరిగి వాళ్ళయింటికి వెళ్ళిందని మనసులోనే బాధపడసాగాడు. వాళ్ళుకూడ అల్లుడంటే అంతనీచంగా ఎందుకు చూస్తారు. వారికి కూడా లక్ష్మి ఒక్కతేకూతురు. తనకూతురు, అల్లుని బాగోగులు చూడటం వారికి మనసులేదు. ఇంత ఆస్తి లక్షలుఖరీదు చేసేపొలాలు, ఎవరికి యిస్తారు? అల్లునికి ఎందుకు సహాయంచెయ్యరు? అనే బాధ క్రుంగదీయ సాగింది.

రేపు సాయంత్రంలోగా మార్వాడికి బాకీ యివ్వాలి లేకపోతే పరువు మర్యాదలుండవు. డబ్బుకోసం ఎంతగానో ప్రయత్నంచేడు రామారావు. కాని యీపాడు ప్రపంచం మంచివాళ్ళను చాలాకాలం వుండేవిధంగా చూడకుండ పోయింది.

ఆకాశంలోని నక్షత్రాలు "మానవలోకం దుఃఖాలకు అసూయా ద్వేషాలకు పుట్టినిల్లు గనుక మా లోకానికి వచ్చేయి" అని పిలుస్తున్నట్లు తళతళ మెరుస్తూ కన్పించ సాగింది.

పడకగదినుండి నేరుగా బయిట తలుపుండ బట్టి లక్ష్మి వస్తుందేమోనని గుమ్మంవైపు చూశాడు. కాని లక్ష్మి యింకా రాలేదు. టేబుల్ మీద గడియారం వైపు చూడగా రాత్రి 12-47 నిమిషాలు చూపించింది. ఇలాగ ఎంతసేపు ఆలోచించుకుంటూ చూస్తూ వుండిపోయాడో తెలియదు. మనసులో బాధ ఆవేదన అతన్ని నిలువుగా క్రుంగదీసింది మూసివున్న తలుపువైపు చూశాడు. లక్ష్మి వస్తుందని గడియకూడావేలేదు తీసిన తలుపు తీసినట్టుగానే వుంది. కాని లక్ష్మి ఇంకా రాలేదు. ఒక వైపు కండ్ల వెంబడి నీళ్ళుకారు తూవుంది. మగవాడు కాబట్టి ఏడ్వలేక లోపలనే ఏడుస్తూ క్రుంగి పోయాడు.

ప్రశాంతముగా నిద్రపోయే రాధను కడసారిగా. తనివితీరా చేతులారా ఒళ్ళంతా తడిమి నుదుటి మీద ముద్దుపెట్టుకున్నాడు.

అక్కడ వుండలేక గబగబ డ్రాయరు దగ్గర వచ్చి సొరుగులాగి అందున్న చిన్నసీసా తీసి మూత విప్పి నోటిలో పోసుకోనేంతలో ఎవరో చేతిని త్రోసివేశారు.

ఎదురుగా లక్ష్మి "ఏమండి! నన్ను అమ్మాయిని అనాథలుగాచేసి వెళ్ళకండి...అని బోరున ఏడుస్తూ కౌగలించుకొన్నది.

"లక్ష్మి! నాజీవితంలో కష్టాలేకాని సుఖం అనేది లేదు. కాలంతో పోరాడి అలసిపోయాను. అందువలన నన్ను నేను నాశనంచేసుకుంటే మీకు ఏ బాధలువుండవు కదా అన్నాడు రామారావు.

లక్ష్మినాన్న అల్లుడుగారు! అమ్మాయి మీగురించి అంతా చెప్పింది. ఇక్కడ యిటువంటి అఘాయిత్యం జరుగుతుందని లక్ష్మి బలవంతాన రాత్రియే బయలుదేరింది నేను లక్ష్మి వెంబడిరాబట్టి మిమ్మల్ని కాపాడుకోకలిగాను. అమ్మాయి పసుపుకుంకుమ నిలిచింది.

నాభార్య సంగతి నాకు బాగా తెలుసు. ఒకరికిస్తే దాని మనసుబాగుండదు. అందుకోసం మీపెండ్లి ముందుగానే మీ పేరట బ్యాంకులో పాతిక వేలు వేసివుంచాను. ఇదిగోనండి రెండువేలు...అని పాస్ బుక్కు రెండువేలు ఇచ్చాడు.

లక్ష్మి "ఏమండి ఇక మీదట మీరు చెప్పినట్లే నడచుకుంటాను. మీ అనుమతి లేనిదే మావాళ్ళ యింటికి వెళ్ళను. నన్ను విడిచి వెళ్ళకండి" అని ఏడ్చింది. రామారావు చిన్న పిల్లలా ఏడుస్తున్న లక్ష్మి కన్నీర్లు తుడిచాడు.

లక్ష్మి నాన్న వాళ్ళయిద్దరిన్నీ చూస్తూ తన కన్నీళ్ళను తుడుచుకొని సంతోషించాడు.

బనియన్ల తయారింపులలో
మా ప్రత్యేక తయారింపులు
★ గాయత్రి ఫైన్ - సరైన కొలత
★ విస్ పా ఫైన్ - సరైన కొలత
★ T.N.H స్పెషల్ - సరైన కొలత
★ హాంక్ కాంగ్ - (రీసైజు)
★ నైలాన్ బనియన్లు (రీసైజు)
TRADE MARK
తయారించువారు:
ది నంజప్ప హోజియరీస్ తిరుపూరు-2

ఆంధ్రా మరియు ఒరిస్సా జిల్లాలకు ఏజెంట్లు:
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం.